నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,9 ఆగస్టు 2024

రక్తదానం ప్రాణదానంతో సమానం

- రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించిన డాక్టర్ బిఈవిఎల్ నాయుడు

కాకినాడ,మేజర్న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, యూత్ రెడ్ క్రాస్ వింగ్ వాలంటీర్లు కాకినాడ కస్టమ్స్ హౌస్‌లో జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. కాకినాడ కస్టమ్స్ హౌస్‌లో కస్టమ్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో 15మంది ఆదిత్య డిగ్రీ విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన విద్యార్థులను అభినందించారు. ఒక వ్యక్తి రక్తదానం వలన నలుగురి ప్రాణాలు కాపాడవచ్చు అని, అన్నిటికంటే గొప్ప దానం రక్తదానమని అన్నారు.ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు సమాజ సేవకు ప్రాధాన్యత ఇస్తామని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎప్పటికప్పుడు రక్తదానం చేస్తూ ఉంటారని అన్నారు.ఈ సందర్భంగా ఆరుసార్లు రక్తదానం చేసిన ఎం.శ్రీకళ్యాణ్‌ను, ఐదు సార్లు రక్తదానం చేసిన టికుశాల్‌ను డాక్టర్ నాయుడు జ్ఞాపికలను అందించి అభినందించారు.రక్తదానం చేసిన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు. డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ ఎన్.సుగుణా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, గౌరీ ప్రియ మరియు అధ్యాపకులు, అభినందించారు.

సూత్రధారులెవరు..?

గరికిపాటి డవలపర్స్ గ్రీన్ విలేజ్ అక్రమాలకు బాధ్యులెవరు..?

అమ్యామ్యాల మత్తులో రెవెన్యూ అధికారులు

రంగంపేట మండలం వడిశలేరు గ్రామ పంచాయితీ పరిధిలో గరికిపాటి డవలపర్స్ వారి గ్రీన్ విలేజ్ పేరుతో సుమారు 45 ఎకరాల్లో అక్రమంగా ఫామ్ ల్యాండ్ నాన్-లేఅవుట్ వెంచర్‌లో జరుగుతున్న అక్రమాలకు గతంలో జగన్ ప్రభుత్వంలో సహకరించిన... నేడు కూటమి ప్రభుత్వంలో అదే పంథాలో సహకరిస్తున్న అవినీతి సూత్రధారులు ... పాత్రధారులైన అధికారులు ఎవరనే అంశం హాట్ టాపిక్‌గా మారింది. వడిశలేరు పంచాయితీ పరిధిలో గన్ని భాస్కరరావు పామాయిల్ తోట వెనుక గల సర్వే నెం. 365/3, 367, 368, 368/ఎ, 368/సి, 368/డి, 369, 370, 371, 372/2, 373/2, 374/2, 375/1 లలో య.15.54 సెంట్ల వ్యవసాయ భూమిని నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి రెవెన్యూ, రూడా, రేరా అనుమతులు తీసుకోకుండా, ప్రభుత్వ ఖజానాకు చిల్లి గవ్వ కట్టకుండా, 10 శాతం సామాజిక స్థలం వదలకుండా మొత్తం వ్యవసాయ భూమికి ప్రహారీ గోడ నిర్మించారు. దీంతో చుట్టుపక్కల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు చుట్టూ తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందట...వ్యవసాయ భూమికి నాన్-లేఅవుట్ ప్లాన్ గీయించి, ప్లాట్లుగా విడగొట్టి, 30 అడుగుల తారు రోడ్లు, సిమెంటు డ్రైన్లు ఏర్పాటు చేశారు. అమాయకులకు అమ్మకానికి పెట్టిన గరికపాటి డెవలపర్స్ అడుగడుగునా కళ్ళ ముందే అక్రమాలకు పాల్పడినా రెవెన్యూ, పంచాయితీ అధికారులు గరికిపాటి డవలపర్స్‌కి దాసోహమన్నారు. అక్రమాలపై ఫిర్యాదుల మేరకు సూర్య జాతీయ దినపత్రికలో సంచలన కథనాలు అందించి అక్షర పోరాటం చేసింది. దీంతో కదలిన యంత్రాంగం గరికిపాటి డవలపర్స్ అక్రమాలపై చర్యలకు కలెక్టర్ ప్రశాంతి ఆదేశాలు జారీ చేయడంతో ప్రజల్లో ఎంతో అభిమానం సొంతం చేసుకున్నారు . తూర్పుగోదావరి జిల్లాలో ఇంకా ఇటువంటి అక్రమ వెంచర్లు ఎన్ని ఉన్నాయో

పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి తెలపాలని కలెక్టర్ ప్రశాంతి డిపివో దాసరి రాంబాబుకు ఆదేశాలు జారీ చేయడం ఎంతో గొప్ప విషయంగా ప్రజలు చర్చించుకుంటు న్నారు. కలెక్టర్ ప్రశాంతికి అభి నందనలు తెలుపుతున్నారు. అయితే గరికపాటి డెవలపర్స్ గ్రీన్ విలేజ్ కూల్చివేత పై స్పష్టమైన ఆదేశాలు ఉన్నతాధికారులనుంచిఉన్నాపంచాయతీ అధికారులు తూతూమంత్రంగా చర్యలు చేపట్టినట్లు ప్రజలు చెబుతున్నారు. అలా అలా రోడ్డును ఓ మూలగా తొలచి, ఫోటోలు తీసుకుని పని అయిందనిపించారని ప్రజలు, రైతులు అంటున్నారు. మొత్తం ప్రహారీ గోడ , సింగిల్ బెడ్ రూమ్ కాటేజీలు , సిమెంట్ కాలువలు కూల్చలేదని చెబుతున్నారు. అక్రమ నాన్ లేఅవుట్ వెంచర్లో మొత్తం కట్టడాలు తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల తూతూమంత్ర ఉదాసీనత, ఇంకా అమ్యామ్యాల మత్తు వీడని విధానంపై ఉమ్మడి తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..

- ల్యాండ్ కన్వర్షన్ లేకుండా య.15.54 సెంట్ల వ్యవసాయ భూమిలో నాన్-లేఅవుట్ వెంచర్
- గత పెద్దాపురం ఆర్‌డివో మల్లిబాబు, తహశీల్దార్‌లపై ఆరోపణలు..
- శెలవులో ఉన్న పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ ఓ అవినీతి సూత్రధారుడే..
- కరెన్సీ వాసన మరిగిన రెవెన్యూ తిమింగలాల లీలలు..
- గరికిపాటి డెవలపర్స్ అక్రమాలపై చర్యలకు రుడా విసి బాలస్వామి పంచాయితీ అధికారులకు ఆదేశాలు జారీ
- తూతూమంత్రంగా పంచాయతీ అధికారుల కూల్చివేతలు
- కలెక్టర్ ప్రశాంతి ఆదేశించినా.. చర్యలకు వెనుకంజ వేయడంలో ఆంతర్యమేమిటి ?
- తారు రోడ్డుపై అలా అలా ప్రొక్లెన్‌తో చేసి మమ అనిపించారంటున్న ప్రజలు..!
- సింగిల్ బెడ్ రూమ్ ప్రహారీ గోడల కట్టడాలను ఎప్పుడు కూలుస్తారంటూ ప్రశ్నిస్తున్న ప్రజలు..
- అమ్యామ్యాల మత్తు వదిలించుకోని అధికారులు

- మిగతా 2 లో..

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

కోరంగి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కాకినాడ,మేజర్న్యూస్ : గురువారం సాయంత్రం కాకినాడ జిల్లాలోని కోరింగపోలీస్ స్టేషన్‌ను సందర్శించి, పోలీస్ స్టేషన్‌పరిసరాలను, భవనమును పరిశీలించినారు.

పోలీస్ స్టేషన్‌కు సంబందించిన వివిధ రికార్డులను పరిశీలించి కోరింగ ఎస్సైకి పలుసూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగాఉంచాలని,ప్రతి విషయమును రికార్డులయందు జాగ్రత్తగా నమోదు పరచాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా చూసి,వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ ను ఎస్పీ సందర్శించిన సమయంలో కాకినాడ రూరల్ సీఐ చైతన్య కృష్ణ, ఎస్సై సత్యనారాయణ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది హాజరుగా ఉన్నారు.

వేతనాలు ఇవ్వకపోతే ఎలా బ్రతకాలి

- ఐ.ఈ.ఆర్.టి ఉద్యోగుల ఆవేదన
- నిధులున్నా విడుదల కాని వేతనాలు
- బాండుపై సంతకాలు చేస్తేనే జీతాలు ఇస్తామని మెలిక

కాకినాడ,మేజర్న్యూస్ : సమగ్ర శిక్ష అభియాన్లో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్స్‌గా పనిచేస్తున్న ఉద్యోగులకు నేటికీ వేతనాలు రాకపోవడంతోకుటుంబాలుఇబ్బందులు పడుతున్నాయని, తక్షణం వేతనాలువిడుదలచేయాలనికోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఐ.ఈ.ఆర్.టి ఉద్యోగులు జిల్లావిద్యాశాఖఅధికారి రమేష్‌కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఐఈఆర్టీ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చెక్కలరాజ్‌కుమార్,జిల్లాఅధ్యక్షులు దుర్గాప్రసాద్, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి మానసిక వికలాంగులైన విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, తమ కాళ్లపై నిలబడేలా చేయడంలో ఐఈఆర్టీ టీచర్లు కృషి చేస్తున్నారని, సమగ్రశిక్ష రాష్ట్ర అధికారులు ఉద్యోగుల సర్వీసును రెన్యూవల్ చేసే క్రమంలో కోర్టులకు వెళ్లకూడదని, జీతాలు పెంచమని గానీ, మినిమం టైం స్కేల్ అమలు చేయమని గాని ఎప్పుడూ కోరకూడదని, ఉద్యోగులను ఎప్పుడు కావాలంటే అప్పుడు ఎటువంటి ముందస్తు నోటీసు, హెచ్చరిక చేయకుండానే తొలగించేందుకు అంగీకరించాలనే రాజ్యాంగానికి విరుద్ధమైన, ఉద్యోగుల ప్రాథమిక హక్కులను భంగం కలిగించే నిబంధనలు చేర్చి సంతకాలు చేయాలని ఒత్తిడి చేయడాన్నీ మానుకోవాలని హితవుపలికారు.తక్షణంబకాయి వేతనాలు విడుదల చేయాలని, ఒప్పందం నుండి అభ్యంతరకర నిబంధనలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆందోళనలు చేయడానికి కూడా సిద్ధపడతామని రాష్ట్ర సమగ్రశిక్ష అధికారులకు హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు వై.వెంకటలక్ష్మి, కోశాధికారి జి.ఎన్.ప్రసన్న,కమిటీసభ్యులుపి.జ్యోతి, ఎం.ఆశీర్వాదం ,ఆర్. వరలక్ష్మి,కె.శ్రీనివాస్,ఎన్.మల్లీశ్వరి,ఎన్. శ్రీనివాస్‌పాల్గొన్నారు.

దివ్యంగులకు ఏ సమస్య వచ్చిన అదుకుంటా

- ఎమ్మెల్యే పంతం

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : దివ్యంగులకు ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. గురువారం స్థానిక రూరల్ ఎంపీడీఓ కార్యాలయం వద్ద దివ్యంగుల ప్రత్యేక శిబిరానికి ఎమ్మెల్యే పంతం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో దివ్యాంగుల ఉపకరణముల గుర్తింపు శిబిరము ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వందలాదిగా దివ్యాంగులు శిబిరానికి తరలి వచ్చారు. ఎమ్మెల్యే పంతం నానాజీ శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల మాకు ఎటువంటి సహకారం, సహాయం కానీ ఏమీ అందలేదని దివ్యాంగులు వాపోయారు. ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల ఉపకరణములగుర్తింపు శిబిరము హర్షణీయమని దివ్యాంగులు హర్షం వెలిబుచ్చారు. అర్హత కలిగిన దివ్యాంగులకు త్వరితగతిన వారికి అవసరమైన ఏర్పాట్లు చేసి వాటిని అందిస్తామని శిబిరము నిర్వహించిన యాజమాన్యం దివ్యాంగులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పంతం నానాజీ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన యాజమాన్యానికి, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ షన్ మోహన్ సగిలి మరియు సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు చెప్పారు.

12న మండల సర్వసభ్య సమావేశం

- ఎంపీడీవో యాదగిరిశ్వరరావు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 12న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు తెలిపారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన ఎంపీడీవో ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారు. మండల స్థాయి అధికారులు సమగ్ర సమాచారంతో సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు అధికారులను ఆదేశించారు.

ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు ముగింపు

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట ఐసిడిఎస్ ఆఫీసు నందు 2024 ఆగస్టు 1 నుండి 7వరకు ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు ముగింపు 08.08.2024 న ప్రాజెక్ట్ స్థాయిలో 3 మండలాల్లో ఉన్న 182 ఎడబ్ల్యుడబ్ల్యుతో కలిపి మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపివో ఎం.పూర్ణిమ మాట్లాడుతూ తల్లీ బిడ్డల ఆరోగ్యం కోసం పాలు ఇచ్చే తల్లులు అందరికి మద్దతు ప్రకటిద్దాం అనే థేం తల్లి పాలకు లేదు ఎటువంటి ప్రత్యామ్నాయం ప్రతి బిడ్డకు తల్లి పాలు అందేలా చేయడమే మన సంకల్పం ప్రసవమైన గంటలోనే ముర్రుపాలు పట్టించాలి బిడ్డకీ అమృతం లాంటిది మొదటి ఆహారమైన తల్లి పాలలో బిడ్డకు రోగ నిరోధక శక్తి మరియు సంపూర్ణ పోషణను ఇస్తుంది.

పిల్లల మేధస్సును మెరుగు పరచడంలో సహాయ పడుతుంది.తల్లి పాలు తల్లి మరియు బిడ్డ మధ్య బంధాన్ని పెంచుతుంది. శిశువు యొక్క మొదటి ఆహారమైన తల్లి పాలలో ఉన్న పోషక గుణాలు మరి ఏ ఇతర గేదె పాలు ,డబ్బా పాలలో ఉండవు మొదటి6నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. 7వ నెల నుండి తల్లి పాలతో పాటూ ఆదనపు ఆహారాన్ని ఇవ్వాలి. ఇలా రెండు సం.రాల వరకు తల్లి పాలు ఇవ్వాలి. శిశువును న్యూమోనియా మరియు అతిసార వ్యాధి వంటి ప్రమాద కరమైన వ్యాధులు నుండి కాపాడుతుంది. తల్లికి రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి
గర్భం ధరించిన సమయంలో పెరిగినబరువును తగ్గించుకునేందుకు సహకరిస్తుందన్నారు. అయోడిన్ ఉప్పునే వాడాలి అని పిల్లల్లో తెలివి తేటలు,మెదశక్తిని పెంపొందిస్తుంది ముఖ్యంగా గర్భవతులు , చిన్నపిల్లలు తప్పనిసరిగా తీసుకోవాలి .అయోడిన్ త్వరగా ఆవిరి అయ్యే లక్షణం ఉంది, వేడిమి వెలుతురు లేదా గాలి వల్ల ఆవిరి అయిపోతుందని.గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేయవలెనని చెప్పడం జరిగింది అంగన్వాడీ కార్యకర్తలు అందరూ తమ తమ కేంద్రాల నందు తల్లులకు అవగాహన కల్పించాలని చెప్పడం జరిగింది.సూపర్వైజర్ నాగ పార్వతి,సునీత, కరిమునిషా, అమ్మాజీ, బుసమ్మా, మరియు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కమాండ్ కంట్రోల్ రూం ద్వారా పారిశుధ్యం, త్రాగునీటీ పై పర్యవేక్షణ

- ఎస్‌డబ్ల్యూపీఎస్ డప్పింగ్ యార్డుల్లా కాకుండా సంపద సృష్టి కేంద్రాలుగా మారాలి
- పనిచేయని 66 ఎస్ డబ్ల్యూ పీ ఎస్ ద్వారా కార్యకలాపాలు పనిచేయాలి
- పారిశుధ్యం.. త్రాగునీరు ఫిర్యాదు కోసం 1800-233-0544 టోల్ ఫ్రీ నెంబర్ - కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : జిల్లాలో త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఆగస్టు 9 నుంచీ 13 వరకూ ఇంటింటా జల్ జీవన్ మిషన్ సర్వే చేపట్టి ప్రతి ఇంటికి అందచేస్తున్న త్రాగునీరు సరఫరా, ట్యాప్ కనెక్షన్, వాహనాల ద్వారా ఇంటింటికీ సరఫరా చేస్తున్న నీరు సక్రమంగా అందుతున్నాదా లేదా వంటి సమగ్ర సమాచారం సేకరణ చెయ్యాల్సి ఉందన్నారు.ఈ సర్వేతో అనుగుణంగా శానిటేషన్ సర్వే కూడా సమాంతరంగా చేపట్టాలని ఆదేశించారు. శుక్రవారం శానిటేషన్ నిర్వహణా తీరును రెండూ గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎస్ డబ్ల్యూ పీ ఎస్ షెడ్స్ నూరు శాతం పనిచేసేలా ఎంపిడిఓ లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 66 చోట్ల ఎస్ డబ్ల్యూ పీ ఎస్ షెడ్స్ పనిచెయ్యడం లేదని, తక్షణం అవి పనిచేసేలా చూడాలన్నారు. పెండింగ్ పన్నుల బకాయిలు వసూలు చేయాలన్నారు. ట్యాక్స్ కనెక్షన్లు మరింత వేగవంతం చేయాలని, పన్నులు ఆస్తులపై వెయ్యడం జరుగుతుందని పేర్కొన్నారు. పన్నుల విధానం ఎటువంటి మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు. ఘన వ్యర్థాల నుంచి సంపద సృష్టి కేంద్రాలు డప్పింగ్ యార్డ్ కాదని, అక్కడ పారిశుధ్యం నిర్వహణ వ్యవస్థ లేకపోవడం గుర్తిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి ఏ ముఖలింగం, డిపిఓ డి రాంబాబు, ఆర్డబ్ల్యూఎస్ఎస్సి డి బాలశంకర రావు, డిఆర్డిఏ పిడి ఎంవీవిఎస్ మూర్తి, డివిజనల్ పంచాయతీ అధికారి నాగలత, తదితరులు పాల్గొన్నారు. ఎన్యుమరేటర్లు అందరికీ వివరముగా 21వ పశుగణన ఆప్ పై పూర్తి అవగాహన కల్పిస్తూ సమగ్ర శిక్షణ ఇచ్చారు.

ఆర్అండ్బి అధికారులపై ఆగ్రహించిన మంత్రి దుర్గేష్

- తీపర్రు అప్రోచ్ రోడ్డు రిపేర్‌పై తన ఆదేశాలు పట్టించుకోలేదని ఆగ్రహం

పెరవలి,మేజర్న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం తీపర్రు గ్రామం నుండి తాటిపర్రు వెళ్లే రహదారికి నరసాపురం నిడదవోలు కాలువ పైన నిర్మించిన వంతెన అప్రోచ్ రోడ్డు కృంగిన సంగతి తెలుసుకొని రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పది రోజుల క్రితం తీపర్రు గ్రామానికి వచ్చి కుంగిన అప్రోచ్ రోడ్డును పరిశీలించి అక్కడి నుండే ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి అప్రోచ్ రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేయాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.

అయితే మంత్రి ఆదేశాలను పట్టించుకోని అధికారులు అప్రోచ్ రోడ్డు రిపేరులో అలసత్వం వహించడంతో ఆగస్టు ఎనిమిదో తేదీ గురువారం తీపర్రు గ్రామానికి సిమెంట్ రోడ్డు శంకుస్థాపన నిమిత్తం మంత్రి దుర్గేష్ వచ్చినప్పుడు గ్రామస్తులు కూటమి నాయకులు అప్రోచ్ రోడ్డు వ్యవహారాన్ని మంత్రి దృష్టికి మరల తీసుకుని వెళ్లారు. దీంతో మంత్రి సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించి అధికారులకు అక్కడ నుండే ఫోన్ చేశారు తన ఆదేశాలను దిక్కరించిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తాత్కాలికంగా అయినా అక్కడ చర్యలు తీసుకుని రాబోయే వేసవికాలంలో శాశ్వత పరిష్కారంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారుల్లో ఇంకా గత ప్రభుత్వంలో గల అలసత్వం పోలేదని ప్రతినిత్యం స్కూల్ బస్సులు ఆర్టీసీ బస్సులు ఆటోలు కార్లు మోటార్ సైకిల్ ఈ రహదారిపై ప్రయాణిస్తాయని రాత్రి సమయాల్లో అనుకోని ప్రమాదం జరిగితే కాలువలోకి తెరవబడి ప్రాణస్టం సంభవించే పరిస్థితి ఉందని గ్రామస్తుల ఆందోళన తాను అర్థం చేసుకున్నానని వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను మంత్రి దుర్గేష్ ఆదేశించారు.

మినీ గోకులాల నిర్మాణానికి రైతుల దరఖాస్తులు తీసుకోండి - ఎంపిడిఓ

అల్లవరం, మేజర్ న్యూస్ : ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లుకు ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ మండలానికి కేటాయించిన 50 మినీ గోకులం షెడ్స్ నిర్మాణంకు అర్హులైన రైతుల నుండి పశు వైద్య సిబ్బంది ద్వారా దరఖాస్తులు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్లు ను ఆదేశించారు. ఈ పథకానికి ఆధార్ కార్డు, జాబ్ కార్డు, స్థలం అండర్ టేకింగ్, బ్యాంక్ ఖాతా పుస్తకం నకలు దరఖాస్తుకు జత చేసి పశు వైద్య సిబ్బందితో ధ్రువీకరణ సంతకం చేయించాలన్నారు. త్వరలో జరగనున్న స్కీం వెరిఫికేషన్ నిమిత్తం 14 రకాల రికార్డ్స్ సిద్ధం చేసుకోవాలని సిబ్బందిని అదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఏపిఓ శ్రీను బాబు, టిఏ అనిల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చిన ఫిర్యాదు పై క్షేత్రస్థాయి పరిశీలన

కాకినాడ, మేజర్న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించడమే కాదు క్షేత్రస్థాయిలో ఆ సమస్య తీవ్రతను కూడా తెలుసుకుంటూ తనదైన శైలిలో స్పందిస్తున్నారు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన. కాకినాడ నగరం డెయిరీ ఫారం సెంటర్ సమీపంలోని పావురాల తూము నుంచి పల్లంరాజు నగర్ ఒకటో వీధికి వెళ్లే దారిలో రాకపోకలు పునరుద్ధరించాలని ఇటీవల స్థానికులు కొందరు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అర్జీ అందజేశారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని గురువారం నగరపాలక కమిషనర్ భావన పరిశీలించారు. ఆ రహదారిలో నెలకొన్న సమస్యలను ఆమె స్వయంగా గమనించారు. టౌన్ ప్లానింగ్ డిసీపీ హరిదాసును వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అభివృద్ధిలో రాజకీయాలు వద్దు.. సుపరిపాలనే ముద్దు..

- అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

పెదపూడి,మేజర్న్యూస్: సేవచేయడానికేప్రజలు ఎన్నికల్లో గెలిపించారని, రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాతనని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిఅన్నారు. గురువారం పెదపూడి ఎమ్పిడిఓ కార్యాలయంలో మండలపరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ కేతా తులసిఅధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో ఎక్స్ ఆఫీసియో సభ్యునిగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఎంపీడీఓ ఆశాజ్యోతి శాఖల వారిగా అధికారులను పిలిచి ఆయా శాఖల్లోని ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కేతా తులసి మాట్లాడుతూ మండలంలో ప్రజాప్రతినిధులకు ఆయా గ్రామాల్లో తప్పనిసరిగా ప్రోటోకాల్ అమలు చేయాలని, అధికారులు ప్రోటోకాల్ ను పాటించడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీని పై ఎమ్మెల్యే స్పందిస్తూ ఎన్డిఏ కూటమి ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులకు కచ్చితంగా గౌరవం ఉంటుందని, వారికి ప్రోటోకాల్ తప్పనిసరిగా సరిగా అమలు చేయడం జరుగుతుందని హామీ నిచ్చారు. గత వైకాపా ప్రభుత్వం మాదిరిగా అవమానాలుఉండవనిస్పష్టంచేశారు. మహిళాప్రజా ప్రతినిధులు స్థానంలో వారి భర్తలను పెట్టి ప్రోటోకాల్‌ను వారే పాటించడం లేదు అంటూ సుతిమెత్తగా ఎమ్మెల్యే చురకులు అంటించారు. పెదపూడి ఎంపీటీసీ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా పనులు పూర్తి చేయకపోవడం వలన నీటి సమస్య ఉందని వివరించారు. దీని పై ఎమ్మెల్యే స్పందిస్తూ గతప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల వ్యవస్థలు పూర్తిగా దెబ్బ తిన్నయ్యన్నారు. జలజీవన్ మిషన్ పనులు త్వరతగతిన

పూర్తయ్యాలా చర్యలు తీసుకుంటామన్నారు. సంపర ప్రధాన రహదారి అద్వన్నంగా తయారయ్యిందని, ఈరోడ్డువల్ల ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారని సంపర ఎంపీటీసీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ రహదారి కోసం ఇప్పటికే రూ.50 లక్షలు నిధులు ఇప్పటికే మంజూరు చేయించడం జరిగిందని, త్వరలోనే మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. వేంద్ర గ్రామ పంచాయతీకి పూర్తి స్థాయిలో కార్యదర్శి లేకపోవడం అభివృద్ధి పనులు చేయలేకపోతున్నామంటూ గ్రామ సర్పంచ్ కోసూరి వాసు సమస్యను వివరించారు. ఈ సమస్య రాష్ట్రమంతా ఉందని త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఆయా గ్రామాల్లో సమస్యలను ఎంపీటీసీలు, సర్పంచులు సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికిఎమ్మెల్యే సంబందిత అధికారులకు తగిన సూచనలిచ్చారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజాసమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులు స్వేచ్ఛగా సమావేశంలో చర్చించడంచాలాసంతోషంగాఉందన్నారు. ఈ స్వేచ్ఛాయుత వాతావరణం గత ప్రభుత్వంలో స్థానిక ప్రజాప్రతినిధులకు ఎప్పుడు లేదన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించిన, సమస్యల ను లేవనేత్తిన అక్రమ కేసులు బనాయించే వారని, అందుకు తానే ఒక నిదర్శమన్నారు. తన పై 39 తప్పుడుగా అక్రమ కేసులు బనాయించారాని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ప్రస్తుత తమ ప్రభుత్వంలో ఇలాంటి కక్ష సాధింపు చర్యలు ఉండవన్నారు. నిరుపేదల కోసం అచ్యుతాపురత్రయంలో సేకరించిన ఇండ్ల స్థలాలు నివాసం యోగ్యం కాదని తహసీల్దార్ నివేదిక ఇచ్చినా పట్టించుకోకుండా కనీసం రేట్ లేని భూములకు ఎకరా రూ.60 లక్షలకు చొప్పున కొనుగోలు చేసి రూ.30 లక్షలు రైతులకు ఇచ్చి, మిగిలిన 30 లక్షలు అప్పటి ఎమ్మెల్యే దోచేసారని ఆరోపించారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని,అందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలనికోరారు. సమావేశంప్రారంభంలో ఎమ్మెల్యేను సర్పంచులు,ఎంపీటీసీలు దుస్సాలువులు,గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ లు ద్వారంపూడి పద్మావతి, కరెడ్ల వెంకన్న బాబు, సర్పంచ్ లు కొటికలపూడి చినబాబు, కలవల కృష్ణమూర్తి, వనుం వెంకటరమణ, ఎంపీటీసీలు ముద్దురి సూరిబాబు, ఇంచార్జి తహసీల్దార్ రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : గిరిజన గ్రామాల్లో గంజాయి అక్రమ రవాణా, వినియోగం నివారించడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని రంపచోడవరం సిఐ వాసా వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దర్, రంపచోడవరం అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు రంపచోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ వాసా వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మోహన్ కుమార్ రంపచోడవరం మండలం పెద్ద గెద్దాడ గ్రామాన్ని గురువారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో గంజాయి అక్రమ రవాణా, వాడకాన్ని నిర్మూలించాలని కోరారు. అలాగే గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను ప్రజలకు తెలియజేసారు. గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే గంజాయి అక్రమ రవాణా కు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అదే విధంగా యువత మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారని, కాబట్టి మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలియజేసారు.

లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళిక ప్రకారం పనిచేయాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలోని వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో వ్యవసాయ అనుబంధ రంగాలైన వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య, సహకార, మార్కెటింగ్, లీడ్ బ్యాంక్, అటవీ శాఖలలో అమలవుతున్న వివిధ కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం నెరవేరే విధంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లో పురోగతి కనబరిచే విధంగా అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. వ్యవసాయానికి సంబంధించి జిల్లాలో సాగు దిగుబడి శాతాన్ని పెంచేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 50,500 కౌలు రైతు కార్డులు పంపిణీ చేశామన్నారు. సీసీఆర్సీ కార్డుల నూరు శాతం పంపిణీ పూర్తి చేసి, కౌలు రైతులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ-కాప్ నమోదు, ప్రకృతి వ్యవసాయం కార్యకలాపాలపై దృష్టి పెట్టాలన్నారు. వంద రోజులు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని దానిక కనుగుణంగా పశుసంవర్ధక శాఖలో పశువుల షేడ్స్ నిర్మాణం చేపట్టాలన్నారు. పాడి రైతులకు వర్కింగ్ క్యాపిటల్ కింద రుణాలు మంజూరు చేయాలన్నారు. మండలాల వారీగా గోదాములు, వాటి సామర్థ్యం వివరాలు సేకరించాలని ఆయన తెలిపారు. మత్స్య శాఖ ద్వారా పీఎంఎంఎస్వై కింద లబ్ధిదారులును ఎంపిక చేయాలన్నారు. జిల్లాలోని సహజ వనరులను దృష్టిలో ఉంచుకుని ప్రైమరీ సెక్టార్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో సీపీవో పీ.త్రీనాథ్, జిల్లా వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్.సూర్యప్రకాశరావుబీ జిల్లా మత్స్య శాఖాధికారి కరుణాకర్, మార్కెటింగ్ ఏడీ ఎం.దుర్గాప్రసాద్, లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రసాద్, సబ్ డీఫ్ఓ టీ.అనూష ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులుగా పసుమర్తి, కార్యదర్శిగా ప్రొద్దుతురి ఎన్నిక

కాకినాడ, మేజర్ న్యూస్ : శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం నూతన కమిటీ ఎన్నికైనట్లు కార్యదర్శి పొద్దుతురి బాలాజి విశ్వనాథ్‌శర్మ తెలిపారు. ఈ సంఘం వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులుగా పసుమర్తి సత్యనారాయణ మూర్తి తోపాటు గౌరవ అధ్యక్షులుగా దివి శ్రీనివాస్ ఆచార్యులు,గరిమెళ్ళ లక్ష్మినారాయణ శర్మ, తనికెళ్ళ వెంకటరామయ్య శర్మ, ముఖ్య సలహాదారులుగా నాగ మహాశయా, ఎల్లాప్రగడ పద్మనాభ స్వామి, ఉపాధ్యక్షులుగా కడియాల సత్యనారాయణ మూర్తి, కార్యదర్శిగా పొద్దుతురి బాలాజి విశ్వనాద్,ఉప కార్యదర్శిగా మర్ల జగన్నాథ్ శర్మ, కోశధికారిగా కప్పగంతు సాయిరాం శర్మ ఎన్నికయ్యారు. నగరములో వున్న ప్రముఖులను ఆహ్వానించి వారందరికి సముచిత పదవులు కల్పించడం, బ్రాహ్మణ కమ్యునిటీ హాల్ మరియు బ్రాహ్మణ సత్రాన్ని ఏర్పాటు చేయాలని, నగరంలో వున్న అన్ని బ్రాహ్మణ సంఘాల నాయకులను కలుపుకుంటూ ముందుకు సాగాలని, బ్రాహ్మణ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం, కాకినాడ నగరంలో వున్న అన్ని డివిజన్లకు ఇంచార్జీలను నియమించాలని, ఇలా అనేక అంశాలతో లక్ష్యంగాపెట్టుకున్నట్లు అధ్యక్షులు సత్యనారాయణ మూర్తి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో బిజెపి నాయకుడు సూర్యారావు మృతి

అంబాజీపేట, మేజర్ న్యూస్ : పుల్లేటికుర్రుకు చెందిన ఎంఆర్పీఎస్ నాయకుడు, ఉత్తరాంధ్ర జిల్లాల బీజేపీ ఎస్సీ మోర్చ జోనల్ ఇన్చార్జి కొల్లి సూర్యారావు (53) బుధవారం రాత్రి అమలాపురం రూరల్ నడిపూడి లాకుల వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో మృతి చెందాడు. బీజేపీలో సుదీర్ఘ కాలంగా జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షుడుగాను, ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షునిగా పదువులు నిర్వహించారని కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపారు. మృతునికి భార్య, ఇరువురు కుమార్తెలు ఉన్నారు. కాగా సూర్యారావు మృతి పట్ల పుల్లేటికుర్రులో విషాదఛాయలు అలుముకున్నాయి. సూరార్యావు అకాల మృతికి చింతిస్తూ ఆయన కుటుంబసభ్యులకు పలువురు సంతాపం వ్యక్తం చేశారు. నేటి సమకాలిన రాజకీయాల్లో నిస్వార్థంగా సేవలందిస్తూ, అంచెలంచెలుగా ఎదిగి రెండుసార్లు పి.గన్నవరం నియోజకవర్గం నుండి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సూర్యారావు పోటీ చేశారు.

రాష్ట్ర కేబినెట్ నిర్ణయంపై 'శీతంశెట్టి' హర్షం

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఎంతమంది పిల్లలు ఉన్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులు అని రాష్ట్ర కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు గురువారం పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని ఆయన సమర్థించారు. గతంలో స్థానిక సంస్థలకు పంచాయతీ రాజ్, మున్సిపాలిటీ, పట్టణాభివృద్ధి చట్టాలు ప్రకారం ఇద్దరు పిల్లలు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి అనర్హులుగా ప్రకటించిన విషయం తెలిసిందే అన్నారు. ఈ అనర్హత రెండు చట్టాలు రద్దు చేసి, ఎంతమంది పిల్లలు ఉన్నా ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులు అని కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రివర్గానికి మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

సూత్రధారులెవరు ?

గరికిపాటి డవలపర్స్ గ్రీన్ విలేజ్ అక్రమాలకు బాధ్యులెవరు.. ?

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :
వైసీపీ ప్రభుత్వంలో అవినీతి రహితపాలనముసుగులో ప్రభుత్వ శాఖల లోని కొందరు అధికారులు అడ్డదారుల్లో ఎన్నో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు. రెవెన్యూశాఖలో పనిచేసిన ఆర్‌డివో, తహశీల్దార్లు కరెన్సీ వాసన మరిగి అవినీతి తిమింగలాలుగా ప్రవర్తించారు. అడ్డగోలుగా బరితెగించి అక్రమార్కులకు దాసోహమన్నారు. అదే కోవలో గరికిపాటి డవలపర్స్ అక్రమాలకు రంగంపేట తహశీల్దార్ , అప్పటి పెద్దాపురం ఆర్డీవోలు పూర్తి సహాయ సహకారాలు అందించారట. ల్యాండ్ కన్వర్షన్ చట్టం 2006 ప్రకారం వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాలకు ఉపయోగించినప్పుడు తప్పకుండా రెవెన్యూ అధికారుల నుంచి భూమార్పిడికి మూడు శాతం ఫీజులు చెల్లించి ల్యాండ్ కన్వర్షన్ చేసుకోవాలి. బరితెగించి కరెన్సీతోఅందరినీ కొనేసిన గరికిపాటి డవలపర్స్‌కి అప్పటి ఆర్‌డివోమల్లిబాబుపూర్తిసహకారాలు అందించారట. వడిశలేరు గ్రామ రెవెన్యూ అధికారి అక్రమాలపై తెలియపర్చినా పట్టించుకున్న పాపాన పోలేదట.

ఇప్పటికీ అవే అక్రమాలు.. వడిశలేరు పంచాయితీ పరిధిలో య.15.54 సెంట్ల వ్యవసాయ భూమిని నాన్-లేఅవుట్ ఇండ్ల స్థలాలుగా చేయడానికి మొత్తం యర్ర గ్రావెల్‌తో మెరక చేశారు. అప్పుడే రెవెన్యూ అధికారులు అడ్డుకోవాలి. చట్టప్రకారం ల్యాండ్ కన్వర్షన్ చెయ్యాలని నోటీసులు జారీ చెయ్యాలి. అక్కడి రిజిస్ట్రేషన్ రుసుంలో 3 శాతం ఫీజులుగా ప్రభుత్వ ఖజానాకు చెల్లించేలా చూడాలి. తరువాత ఇక్కడి రైతులకు ఇబ్బందులు ఉన్నాయా, లేవా అన్నది చూసి, సర్వే చేయించి అప్పుడు ఆదేశాలు ఆర్‌డివో జారీ చెయ్యాలి. ఇవి ఏమీ చెయ్యలేదు. ఈ అక్రమ వెంచర్‌కి ప్రక్కన ఉన్న సుమారు 20 యకరాలకు ల్యాండ్ కన్వర్షన్ చేశారు. ఈ అక్రమ వెంచర్‌కి కావాలనే చెయ్యలేదట. ఫామ్ ల్యాండ్ ముసుగు వేయడంకోసంల్యాండ్‌కన్వర్షన్‌చేయలేదట. ఇందు కోసం లక్షల్లో ముడుపులు ఇచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పటికీ ల్యాండ్ కన్వర్షన్ చేయించడానికి రెవెన్యూ తహశీల్దార్లు ముందుకు రావడం లేదు. దీనికి గల కారణం ఏమిటో తెలియడం లేదు. ఇంత అక్రమం కనిపిస్తున్నా ల్యాండ్ కన్వర్షన్ 100 శాతం పెనాల్టీతో చెయ్యాల్సి వున్నా చేపట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. 100 శాతం పెనాల్టీతో ప్రభుత్వానికి ఆదాయం రాబట్టాల్సి ఉన్నా... ఎందుకు చర్యలు రెవెన్యూ అధికారులు చేపట్టడం లేదో అర్థంకావడంలేదని ప్రజలు చర్చిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చెయ్యాల్సిన అవసరం ఉంది.

తూతూమంత్రంగా కూల్చివేతలు.. గరికిపాటి డవలపర్స్ బరితెగించి గ్రీన్ విలేజ్ పేరుతో య.15.54 సెంట్ల భూమిలో అక్రమ వెంచర్ వేసి అమాయక వినియోగదారులకు అమ్మకానికి అంతా సిద్ధం చేసారు. ఈ గ్రీన్ విలేజ్ అంతా అక్రమాలే. ఎక్కడా నిబంధనలు పాటించలేదు. ఈ అక్రమాలకు ప్రధాన కారకుడు పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ ఆట. ఇతని అవినీతి వల్లే ఇంత అక్రమం జరిగిందని చెబుతున్నారు. జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆదేశాలుజారీచేసినా వాటిని అమలు పర్చడంలో ఎందుకు వెనుకంజ వేస్తున్నారు, మామూళ్ళ మత్తు వదలడం లేదా వీరికి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనివల్ల రైతులు రాకపోకలు ఎంతో ఇబ్బందుల్లో ఉన్నాయి. స్థలాల చుట్టూ అంతర్గత ప్రహారీ గోడలు నిర్మించారు. సిమెంటు డ్రెయిన్లు కట్టారు. సింగిల్ బెడ్ రూమ్ కాటేజీలు సిమెంటు, రేకులతో నిర్మించారు. వీటిని కనీసం సుత్తితో కూడా కొట్టలేదట. ఎవరి మెప్పు కోసం ఇటువంటి కూల్చివేతలు చేస్తున్నారో అర్థం కావడం లేదని ప్రజలు, రైతులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఈ అక్రమాల్లో అవినీతి సూత్రధారులను చట్టప్రకారం శిక్షించి.. .వ్యవసాయభూమి వ్యవసాయానికి మాత్రమే ఉపయోగించేలా చూడాలని లేదా నిబంధన ప్రకారం రుడా లేఅవుట్ గా వెంచర్ వేసుకోవాలని అక్కడి రైతులు, ప్రజలు కోరుతున్నారు. ఈ అక్రమార్కుల వ్యవహారం ఏమి జరుగుతుందో...ఉన్నతాధికారులు ఏ విధంగా అవినీతి సూత్రధారులపై చర్యలు తీసుకోనున్నారో వేచి చూద్దాం...

నిడదవోలు నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి రు.11కోట్లు మంజూరు

- పనులు ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్
- త్వరలో డ్రైన్ల నిర్మాణం చేపట్టే దిశగా కార్యాచరణ
- రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్

నిడదవోలు,మేజర్న్యూస్: నిడదవోలు నియోజకవర్గ రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి రు. 11 కోట్ల రూపాయలు మంజూరు చేయడంతో పనులు ప్రారంభించుకుంటున్నామని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌పేర్కొన్నారు. గురువారంనిడదవోలుమండలం శమిశ్రగూడెం,గోపవరం,పురుషోత్తపల్లి,డి.ముప్పవరం,పందలపర్రు గ్రామాల్లోని పలు అంతర్గత రహదారులకు మంత్రి స్థానిక నాయకులు, అధికారులతో కలిసి శంకుస్థాపనలు చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుంచి నిడదవోలు నియోజకవర్గంలో అంతర్గత రహదారులు అభివృద్ధికి రు.11కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లోని రహదారుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు నాయుడు గారికి, డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కిఈ సందర్భంగా ధన్యవాదాలుతెలియజేస్తున్నానని మంత్రి దుర్గేష్ అన్నారు. నిడదవోలు నియోజకవర్గం లోని మూడు మండలాల్లో అపరిస్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా నేడు రహదారుల పనులకు శ్రీకారంచుట్టిఈరోజుప్రారంభించుకుంటున్నామనితెలిపారు. పురుషోత్తపల్లి దళితవాడలో 440 మీటర్ల నిడివి గలరహదారిని రు.30 లక్షల రూపాయలతోనిర్మిస్తున్నామని తెలిపారు. రహదారులనిర్మాణ విషయంలో పంచాయతీరాజ్ అధికారులు, కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలను పక్కాగా పాటించాలని సూచించారు. నియోజకవర్గంలో దళిత వార్డుల్లో, బీసీవర్గాలప్రాంతాల్లో రహదారులు నిర్మించేందుకు ప్రణాళికను సిద్ధం చేసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని మంత్రి పేర్కొన్నారుఅడిగిన వెంటనే రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఈ సందర్భంగా ప్రజలతరుపు నధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానన్నారు. రహదారుల నిర్మాణ విషయంలో ఎక్కడా రాజీ పడవద్దు అని నాణ్యతా ప్రమాణాలనుపాటిస్తూ పది కాలాలపాటు ఉండే విధంగా రోడ్డు నిర్మాణాలు జరగాలని అధికారులకు సూచించారు.

డ్రైన్లు మీద మీద దృష్టి సారిస్తాం.. రాబోయే రోజుల్లో గ్రామాల్లోని డ్రైనేజీ

వ్యవస్థపై దృష్టి సారించడం జరుగుతుందని మంత్రి అన్నారు. కేవలం రహదారులు నిర్మాణం వలన వర్షాలు సమయంలో డ్రైన్లు లేకపోతే నీరు రోడ్లపై ప్రవహించి రహదారులు పాడయ్యే అవకాశం ఉందని తెలిపారు. రహదారితో పాటు డ్రైన్లు కూడా నిర్మించడం వలన వర్షాలు పడినప్పుడు రోడ్డుపై నీరు నిలవ ఉండకుండా డ్రైనేజీ ద్వారా నీరు పారుదల జరగడం వల్ల రహదారులు దెబ్బ తినకుండా ఉంటాయని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో డ్రైన్ల నిర్మాణం కొరకు ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా లేనప్పటికీ ఇచ్చిన హామీల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్, రైతు బకాయిలను, నిత్యవసర వస్తువులు తక్కువ ధరలకు ప్రజలకు అందించడం వంటి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమాలన్నింటిని అమలు చేయడం సమర్థుడు, అనుభవం ఉన్న నేత సీఎం శ్రీ చంద్రబాబు నాయుడు గారికి మాత్రమే సాధ్యమైందని మంత్రి పేర్కొన్నారు. నిడదవోలు మండలంలోని సమిశ్రగూడెంలో రు.20.52 లక్షలతో 342 మీటర్ల నిడివి గల సిసి రోడ్లు, గోపవరంలో రు. 8.70 లక్షలతో145 మీటర్ల నిడివి గల సిసి రోడ్లు, పురుషోత్తపల్లి గ్రామంలో రు.29.44 లక్షలతో 444 మీటర్ల నిడివి గల సిసి రోడ్లు, పందలపర్రు గ్రామంలోరు.18.60 లక్షలతో 310 మీటర్ల నిడివిగల సిసిరోడ్లు, డిముప్పవరం గ్రామంలో రు.16.80 లక్షలతో 240 మీటర్ల నిడివిగల సిసి రోడ్ల పనులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మంత్రి వెంట పంచాయతీ రాజ్ఎస్.ఈ,ఎండి అల్లిముల్ల, డిఈఈ, కేరామమోహన్,ఏఈ, సిహెచ్. ఎస్ఆర్‌కె శాస్త్రి,ఎంపీడీవో,జెఎ ఝాన్సీ,మండల పంచా యతీ సెక్రెటరీ ఎం.వెంక టేష్ సర్పంచ్,ఎం నాగమణి, ఎంపీటీసీ బర్రె లక్ష్మీ ప్రసన్న, ఎన్.చిన్న వెంకటేశ్వర్లు జుజ్జువరపు గోపాలకృష్ణ, జుజ్జు వరపు భా స్కర రావు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, స్థానిక నాయకులు, అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

దయనందిన జీవితంలో వ్యాయామం భాగంగా కావాలి

- జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రస్తుత ఆధునిక కాలంలో ప్రతిఒక్కరూ తమ జీవితంలో వ్యాయామం

వైశ్య సంఘము అధ్యక్షునిగా నంబూరి

అమలాపురం, మేజర్‌న్యూస్ : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘ నూతన అధ్యక్షునిగా నంబూరి సత్యనారాయణమూర్తి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా, నంబూరి నరేష్, కోశాధికారిగా కొమ్మూరి వేంకటాచల ప్రసాద్ లు ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘ పచ్చిగోళ్ళ జనార్దనరావు కళ్యాణ మండపంలో గల శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుని అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులు నంబూరి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ త్వరలో పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి కార్యవర్గం చే ప్రమాణ స్వీకారం చేయించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘ సభ్యులు, ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొని వీరిని అభినందించారు.

ఐటి మరియు విద్యా శాఖ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన టీడీపీ యువనాయకులు

ఎటపాక, మేజర్ న్యూస్ : పోలవరం మండల అధ్యక్షుడు గడేసుల రంజిత్ కుమార్, జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షులు నలజాల శ్రీకాంత్, ఎటపాక మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు సంపత్ కుమార్, ఐటిడిపి ఎటపాక మండల క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్, ఎటపాక టీడీపీ యువ నాయకులు విజయవాడ ఉండవల్లి నివాసంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయకుడు నివాసం వద్ద ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం మండలం లోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించడం జరిగింది అని టీడీపీ యువ నాయకులు తెలిపారు.

విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

– రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి ఎం.రామప్రసాద్

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో గురువారం ఉదయం అలూమ్ని ఆడిటోరియం నందు మొదటి సంవత్సరం బీటెక్ మరియు మెడికల్ విద్యార్థులకు "శ్రేష్ఠత (ఎక్స్‌లెన్స్) కోసం లక్ష్యాన్ని నిర్దేశించడం–పరివర్తన చెందేందుకు శిక్షణ" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగాను, విశిష్ట అతిథిగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి శిక్షణా సంస్థ మాజీ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ అకాడమీ మాజీ డైరెక్టర్ జనరల్, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి ఎం.రామప్రసాద్ విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.కె.మీరా సాహెబ్‌లు విచ్చేశారు. సదస్సుకు యుసిఇకె పెట్రోలియం ఇంజనీరింగ్‌విభాగాధిపతిడా.కె.కృష్ణభాస్కర్ కో–ఆర్డినేటర్‌లుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పరివర్తన చెందేందుకు శిక్షణ పొందాలన్నారు. దేశంలోనే సివిల్ సర్వెంట్‌లకు అత్యుత్తమ శిక్షణనిచ్చే ప్రఖ్యాత సంస్థలలో ఒకటైన హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి శిక్షణా సంస్థకు డైరెక్టర్‌గా వ్యవహరించిన శ్రీ ఎం.రామప్రసాద్, ఐఎఫ్ఎస్ గారు ఇక్కడికి వచ్చి విద్యార్థులకు అవగాహన కల్పించడం ముదావహమన్నారు. విద్యార్థులకు జ్ఞానం ద్వారా సమాచారం, శిక్షణ, పరివర్తన చెందేందుకుఇటువంటిసదస్సులుఎంతగానో ఉపకరిస్తాయన్నారు. విద్యార్థి దశ నుండే దిగ్గజాల అడుగుజాడల్లో నడిస్తే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చునన్నారు. జ్ఞానం ఎల్లప్పుడూ విస్తరిస్తుందని, దాని

ద్వారా మనం నేర్చుకునే అంశాలపై పట్టు సాధించేలా చేస్తుందన్నారు. విద్యార్థులు ముఖ్యంగా అన్ని సబ్జెక్ట్‌లను నేర్చుకుని వాటిపై పట్టు సాధిస్తే జీవితంలో విజేతలుగా నిలుస్తారన్నారు.

విశిష్ట అతిథి ఎం.రామప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే సంతోషంగా జీవించవచ్చునన్నారు. అజ్ఞానాన్ని తొలగించేది గురువు అని, గురు అంటే మన జీవితంలో చీకటితో పాటు వెలుగునిచ్చే వాడన్నారు.

ఒక గురువు వేలాది మంది గురువులను తీర్చిదిద్దినపుడే గొప్ప గురువుగా వెలుగొందుతారన్నారు. ఎన్ని ఒత్తిడులు ఉన్నా చిరునవ్వుతో ఎదుర్కొనే సుగుణం ఉండాలన్నారు. విద్యార్థిగా ఉన్నప్పటి నుండి కలలను కని లక్ష్యాన్ని చేధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సానుకూల మనస్తత్వంతో ముందుకు వెళితే విజయం దానంతట అదే చేరువ అవుతుందన్నారు. అదేవిధంగా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామం, శ్వాస నియంత్రణ, పోషకాహారం తీసుకోవడం తదితర అలవాట్లను పాటించాలన్నారు. మానవ జీవితంలో పది ముఖ్యమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. భౌతిక లక్ష్యాలు, విద్యాపరమైన లక్ష్యాలు, మంచి నడవడిక, కెరీర్, కుటుంబం, ఆర్థికపరమైన లక్ష్యాలు, ఆనందంగా జీవించడం, ఆరోగ్యం, ఆధ్యాత్మికం, సామాజిక సేవా లక్ష్యాలను కలిగి ఉండాలన్నారు. అనంతరం ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ, రెక్టార్ ప్రొ.కెవి.రమణమరియుఅధికారులు ఎం.రామప్రసాద్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ. కె.వి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్,ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు,డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ మరియు మెడికల్ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

17న విద్యా కమిటీ ఎన్నికలు

– ఎంఈఓ సత్యనారాయణ దొర

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు ఈనెల 17న పేరెంట్స్ కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ సత్యనారాయణ దొర తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలలో విద్యా కమిటీ ఎన్నికలు సక్రమంగా నిర్వహించాలని ఎంఈఓ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ మేరకు విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా ప్రధానోపాధ్యా యులు చర్యలు చేపట్టాలన్నారు. మండలంలోని 98 పాఠశాలలో విద్యా కమిటీ ఎన్నికలు జరుగుతున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఉదయం 7 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఎన్నికలు జరుగుతాయన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు తప్ప ఇతరులను ఎన్నికలునిర్వహించే చోటుకు అనుమతించడం జరగదని ఎంఈఓ సత్యనారాయణ దొర తెలిపారు.

గంటి ఎస్ఎంసి ఎన్నిక ఏకగ్రీవం

కొత్తపేట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంటి గ్రామంలో జడ్పీ హైస్కూల్ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నిక హెచ్ఎం అక్కిరెడ్డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా ఎన్నికయింది.చైర్మన్‌గా చీకరమిల్లి హంసలేఖ, వైస్ చైర్మన్‌గా నున్న సుబ్రమణ్యం మరో 13 మంది సభ్యులుగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో గంటి టిడిపి నాయకులు ముదునూరి పేర్రాజు,చీకరమిల్లి లవరాజు అలాగే తెలుగుదేశం ,జనసేన పార్టీ పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కుప్ప కూలిన సినిమా చెట్టు పున:ప్రతిష్టకు శ్రీకారం

కొవ్వూరు, మేజర్ న్యూస్ : కొవ్వూరు మండలం కుమారదేవం గ్రామంలో కుప్ప కూలిన సినిమా చెట్టు పున:ప్రతిష్ట చేయడానికి ముందుకు రావడం జరిగిందని రాజమండ్రి రోటరీ క్లబ్ అధ్యక్షులు ఇమ్మని వెంకట్ తెలిపారు. గురువారం రోటరీ క్లబ్ బృందం మరియు కొవ్వూరు సబ్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు వెంకట్ మాట్లాడుతూ చెట్టు వేలుకు రసాయనలు పంపించి శాస్త్రీయ విధానంలో చెట్టు నిలబెట్టేందుకు నిపుణులు ప్రణాళిక సిద్ధం చేశారని తెలిపారు.ఈ ప్రణాళిక పూర్తి అవడానికి సుమారు 45 నుంచి 60 రోజులు సమయం పడుతుందని తెలిపారు. గతంలో రోటరీ క్లబ్ ద్వారా 100 సంవత్సరాలు పైబడిన చెట్లను పూర్తిస్థాయిలో బతికించడం జరిగిందని తెలిపారు. ఈ చెట్టును కచ్చితంగా బతికించి తీరుతామని రేపటి నుంచి చెట్టుకి సంబంధించిన పనులు పూర్తిస్థాయిలో చేపడతామని తెలిపారు. సబ్ కలెక్టర్ అశ్రుతోష్ శ్రీవాస్తవ్ మాట్లాడుతూ చెట్టు నిలబెట్టేందుకు కృషి చేస్తున్న ఈ బృందానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రేఖపల్లి దుర్గాప్రసాద్,రాజా,క్లబ్ డైరెక్టర్లు, సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

కూలిన చెట్టును పరిశీలించిన సినీ దర్శకుడు వంశీ

కొవ్వూరు, మేజర్ న్యూస్ : సితార, మంచుపల్లకి, లేడీస్ టైలర్, డిటెక్ట్ నారద, చెట్టు కింద ప్లీడర్, గోపి గోపిక గోదావరి ఇలా చెప్పుకుంటూ పోతే గోదావరి ప్రకృతి ఆస్వాదించే సినీ దర్శకుడు వంశీ తీసిన 22 సినిమాల్లో సుమారు 18 సినిమాలు కుమారదేవం చెట్టు కింద ఏదో ఒక సీన్‌లో కచ్చితంగా షూటింగ్ జరిపేవారు. గురువారం కూలిన కుమారదేవం సినిమా చెట్టును పరిశీలించడానికి వచ్చిన సినీ దర్శకుడు వంశీ చెట్టుతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని అక్కడున్న గ్రామస్తులతో నెమరు వేసుకుంటూ భావోద్యోగానికి గురయ్యారు.ఈ చెట్టు వల్ల కుమారదేవం గ్రామానికి ఎంతో కీర్తిప్రతిష్టలు వచ్చిందన్నారు. అలాగే తెలుగు సినిమాలు గోదావరి ఒడిన షూటింగ్ చేస్తే కచ్చితంగా ఈ చెట్టు కింద షూటింగ్ జరిగేవని వంశీ తెలిపారు.

నడిపల్లిలో రూ.49 లక్షలతో నిర్మించే సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేసిన మంత్రి దుర్గేష్



పెరవలి,మేజర్ న్యూస్ : నడిపల్లి గ్రామంలో 49 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించే సిమెంట్ రోడ్డుకు ఆగస్టు ఎనిమిదో తేదీ గురువారం రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నడిపల్లి సర్పంచ్ బీర సత్యవేణి రాజు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు పిప్పర రవికుమార్, తెదేపా పార్టీ అధ్యక్షులు అతికాల కృష్ణమ్మ, మాజీ డిసిఎంఎస్ అధ్యక్షులు భూపతిరాజు రవివర్మ, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు పువ్వుల సత్తిబాబు, గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు చిట్టూరి వెంకటనారాయణ, బూరుగుపల్లి రాము, నందిప శ్రీనివాస చక్రవర్తి, ఎంపీడీవో కే హిమామహేశ్వరి, పంచాయతీరాజ్ ఈఈ మహమ్మద్ అలీముల్లా, డీఈ కరుటూరి రామ్మోహన్రావు, ఏఈ ఇంచార్జ్ ఎన్ ఏడుకొండలు, ఎలక్ట్రికల్ ఏఈ డేవిడ్ నిచ్చల్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ అడపా శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ చక్రవర్తి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ త్రిమూర్తులు,తదితర సిబ్బంది తెదేపా జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తీపర్రులో సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి దుర్గేష్

పెరవలి, మేజర్ న్యూస్ : తీపర్రు గ్రామంలో ఆగస్టు 8వ తేదీ గురువారం రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదగా 13.5 లక్షల ఎంజిఎన్ఆర్జిఎస్ నిధులతో సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈకార్యక్రమంలో తీపర్రు గ్రామ సర్పంచ్ కోటిపల్లి శ్రీదేవి, ఎంపీటీసీ ర్యాలీ వెంకటేశ్వరరావు, తెదేపా జనసేన నాయకులు ప్రత్తిపాటి ప్రసాద్ కుమార్, కంటిపూడి సూర్యనారాయణ, కర్రి ఆంజనేయులు, బిజెపి సత్యనారాయణ, జనసేన జిల్లా కార్యదర్శి పాలా సత్య వీరాస్వామి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు పిప్పరరవికుమార్, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు అతికాల కృష్ణమ్మ, భూపతి రాజు రవివర్మ, నందిప శ్రీనివాస చక్రవర్తి, నల్లాకుల వెంకటేశ్వరరావు,ఎంపీడీవో కే హిమ మహేశ్వరి, ఈఈ మహమ్మద్ అలీముల్లా, డిఈ కరటూరి రామ్మో హనరావు, ఏఈ ఇంచార్జ్ ఎన్ ఏడుకొండలు, వర్క్ ఇన్స్పెక్టర్ అడపా శ్రీనివాస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజకుమార్ తదితర అధికారుల తోపాటు మూడు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పాఠశాల కమిటీల ఎన్నికలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : నియోజక వర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్యం కమిటీ ఎన్నికలు గురువారం ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. సామర్లకోట మండలాల ఎంఈవోలు వై శివరామ కృష్ణయ్య, పి పుల్లయ్య, చౌదరి, శర్మల ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. సామర్లకోట మండల పరిధిలో 75 పాఠశాలల్లో, అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఎన్నికలు జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం 3:30 గంటల వరకూ జరిగిన ఈ ఎన్నికల ప్రక్రియలో ఎంఈవోలు, విద్యాశాఖ సిఆర్పీలు రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించారు. ఎంపికైన 15 మంది సభ్యుల్లో ఇద్దరినీ చైర్మన్, వైస్ చైర్మన్ లుగా సభ్యులు ఎన్నుకోగా వారితో రిటర్నింగ్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించి భాద్యతలను అప్పగించారు. అనంతరం నూతన కమిటీలతో మొదటి సమావేశాలను నిర్వహించి పాఠశాలల అభివృద్ధిపై చర్చించారు. ఈ ఎన్నికల్లో ఎంపిపి లు, జెడ్పిటీసీలు, సర్పంచిలు, ఉప సర్పంచిలు, ఎంపిటీసీలు, కౌన్సిలర్‌లు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ, అంగన్వాడీలు, ఆశ వర్కర్ లు, పార్టీల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యా కమిటీ చైర్మన్‌గా కర్రి రాజారావు

అనపర్తి, మేజర్ న్యూస్ : మండలంలోని లక్ష్మీ నరసాపురం గ్రామంలో ఉన్న డా.బి ఆర్ అంబేద్కర్ గురుకులం బాలురు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌గా కర్రి రాజారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జరిగిన నూతన విద్య కమిటీ ఏర్పాటు జరిగింది. ఈ కమిటీలో చైర్మన్‌గా కర్రి రాజారావు, వైస్ చైర్మన్‌గా సురకాసుల దేవి, మరో 16 మంది సభ్యులగాను ఎన్నికైనట్లు ఎంఈఓ సత్తిరెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన విద్య కమిటీ సభ్యులను ఎన్డీఏ నాయకులు తమలంపూడి సుధాకర్ రెడ్డి తదితరులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : గృహ నిర్మాణాలకు సంబంధించి రూఫ్ లెవెల్, రూఫ్ కాస్ట్ దశలో ఉన్న గృహాలను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లో జిల్లాలో గృహ నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ ఈఈ, డీఈలు, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, డ్వామా, డీఆర్డీఏ, మెప్మా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో హౌసింగ్ కాలనీలో వివిధ దశల్లో ఉన్న గృహాల వివరాలు, అంతర్గత రహదారులు ఇతర మౌలిక సదుపాయాలు, బిల్లుల మంజూరు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్..అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో హౌసింగ్ నిర్మాణాలకు సంబంధించి వంద రోజుల కార్యచరణ ప్రణాళిక రూపొందించుకుని గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఈ నేపథ్యంలో రూఫ్ లెవెల్, రూఫ్ కాస్ట్ దశలో ఉన్న గృహాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అదేవిధంగా అంతర్గత రహదారులు, ఇంటింటికి తాగునీరు, విద్యుత్ కనెక్షన్ల పనులు పూర్తి చేయాలన్నారు. ఇంటి నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక ఇతర మెటీరియల్ కొరతగా ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పనులు పూర్తయిన గృహాలకు బిల్లులు వెంటనే ఆన్ లైన్లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ఎన్వీవీ.సత్యనారాయణ, ఈఈ డి.గాయిత్రి రామ్, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, పంచాయతీరాజ్ ఎస్ఈ మల్లిఖార్జున, కాకినాడ, పెద్దాపురం ఈఈలు కేవీఆర్.గుప్త, ఆర్డబ్ల్యూఎస్, ఏపీఈపీడీసీఎల్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

– సూరంపేటను ముట్టడిస్తున్న వరద నీరు – బిక్కుబిక్కుమంటున్న ప్రజలు

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలు పట్టణంలో ప్రథమ వార్డుగా చెప్పుకునే సూరంపేట రైల్వే ట్రాక్ అవతల పంట పొలాల సమీపంలో నివాసముంటున్న సూరంపేటను వరద నీరు ముట్టడించడంతో అక్కడ ప్రజలు పట్టణంలో మార్కెట్ కు రావాలంటేనే నిలువెత్తు వరదనీటిలోంచి రావాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తుందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. 2014లో అప్పటి ప్రజాప్రతినిధులు సూరంపేటకు రహదారి మౌలిక వసతులు చిన్న బండి బాట పుంత మార్గం అభివృద్ధి చేసి సూరంపేట ప్రజలకు దారి మార్గం కల్పిస్తామని 2014 టిడిపి ప్రభుత్వంలో సూరంపేట ప్రజలకు ఇచ్చిన హామీ హామీగానే మిగిలిపోయింది అని ప్రజలు ఆరోపిస్తున్నారు. 2019 నుండి 2024 వరకు ఏ ఒక్క రాజకీయ పార్టీ నాయకులు సూరంపేట వైపు చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా పిఠాపురం శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సూరంపేట ప్రజలకు గొల్లప్రోలు శివారు బోడి గేట్లుపూంత మార్గం అభివృద్ధి పరిచి సూరంపేట ప్రజలకు దారి మార్గం రైతులు పండించిన వరి పంటలు సకాలంలోనే ఇంటికి తెచ్చుకునే వెసులుబాటు ఈ దారి మార్గం అభివృద్ధి చేయడం వలన రైతులకు ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజలు, రైతులు పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్‌ని కోరుతున్నారు. అలాగే లోతట్టు ప్రాంతమైన గొల్లప్రోలు మండలం రైతులు పంట పొలాలు కొన్ని వరి నాట్లు కొన్ని నారుమడులు వరద గుప్పెట్లో చిక్కుకుని విలవిలలాడుతున్నాయి. ఇదే పరిస్థితి 24 గంటల పాటు కొనసాగితే సీతానగరం, లక్ష్మీపురం, మల్లవరం ప్రాంతం, బలబద్రం లోతట్టు ప్రాంతాల వరి నాట్లు కుళ్లిపోయే ప్రమాదం ఏర్పడుతుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

జిల్లాలో ఫెమెక్స్ విపత్తు నిర్వహణ విన్యాసాలు

కాకినాడ,మేజర్‌న్యూస్ : విపత్తు సంభవించినప్పుడు సమర్ధవంతంగా రెస్క్యూ కార్యకలాపాలు నిర్వహించేలా జిల్లాలో ఫెమెక్స్ విపత్తు నిర్వహణ విన్యాసాలు (FAMEX- Familiarisation Exercise Programme) నిర్వహించనున్నట్లు విపత్తుల నిర్వహణ శాఖ జిల్లా ప్రోజెక్ట్ మేనేజర్ ఎం.లావణ్య తెలిపారు.గురువారం కలెక్టరేట్‌లో ఎన్డీఆర్ఎఫ్ టీమ్ కమ్మండర్ మన్మోహన్ యాదవ్..విపత్తు నిర్వహణ శాఖ జిల్లా ప్రోజెక్ట్ మేనేజర్ ఎం.లావణ్యతో కలిసి రెవిన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. కాకినాడ జిల్లాలో రాబోయే 20 రోజులలో విపత్తుల నివారణా చర్యల మీద, విపత్తుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, విపత్తుల తరువాత జరిగే పరిణామాలను ఎదుర్కునే నైపుణ్యాలపై ప్రజలకు, విద్యార్థులకు, ఆసుపత్రి సిబ్బందికి, రసాయన ఫ్యాక్టరీల సిబ్బందికి శిక్షణ, అవగాహన కల్పించే ఉద్దేశంతో విజయవాడ నుంచి ఎన్డీఆర్ఎఫ్ టీమ్ వచ్చినట్లు తెలిపారు. జిల్లాలో తుఫాను ప్రభావిత ప్రాంతలకు సంబంధించి 6 మండలాలలో ఫెమెక్స్ విపత్తు నిర్వహణ విన్యాసాలు నిర్వహించనున్నారన్నారు. కార్యక్రమంలో లైజింగ్ అధికారి జగదీష్ ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎన్డీఆర్ఎఫ్ టీమ్ కమ్మండర్ మన్మోహన్ యాదవ్..విపత్తు నిర్వహణ శాఖ జిల్లా ప్రోజెక్ట్ మేనేజర్ ఎం.లావణ్య జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

మౌలిక వసతులు కల్పన మాప్రభుత్వ ధ్యేయం : మంత్రి దుర్గేష్

– రూ.69.9 లక్షల నిధులతో కానూరులో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన

పెరవలి, మేజర్ న్యూస్ : మౌలిక వసతులు కల్పనే మా ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. తాను కూడా మొదటి ప్రాధాన్యతగా రోడ్లు రిపేరుకు కొత్త రోడ్లు వేయడానికి ప్రయత్నిస్తున్నానని గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రంలో రోడ్లన్నీ దెబ్బతిన్నాయని తాము పరిస్థితిని చక్కబెట్టుకుంటూ వస్తున్నామని ఆయన అన్నారు. ఆగస్టు 8 వ తేదీ గురువారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు గ్రామంలో 69.9 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించే సిమెంట్ రోడ్డుకు మంత్రి కందుల దుర్గేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పెరవలి మండలంలో నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కానూరు గ్రామ సర్పంచ్ బావన మధుపూర్ణ చందు, ఎంపీటీసీ ముత్తాల ఉషారాణి, అనపర్తి సత్తిపండు మండల జనసేన పార్టీ అధ్యక్షులు పిప్పర రవికుమార్, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు అతికాల కృష్ణమ్మ, మాజీ డిసిఎంఎస్ అధ్యక్షులు భూపతిరాజు రవివర్మ, వాకలపూడి వీర్రాజు, బూరుగుపల్లి రాజు, ముల్లపూడి రాజేంద్రప్రసాద్, జనసేన జిల్లా కార్యదర్శి పాలా సత్య వీరాస్వామి, నందిప శ్రీనివాస చక్రవర్తి, ఎంపీడీవో కే హిమామహేశ్వరి, పంచాయతీరాజ్ ఈఈ మహమ్మద్ అలీముల్లా, డీఈ కరుటూరి రామ్మోహన్రావు, ఏఈ ఇంచార్జ్ ఎన్ ఏడుకొండలు, వర్క్ ఇన్స్పెక్టర్ అడపా శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ టి.రాంబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సూరిబాబు, తదితర సిబ్బంది తెదేపా జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గంటి ఎస్ఎంసి ఎన్నిక ఏకగ్రీవం

కొత్తపేట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంటి గ్రామంలో జడ్పీ హైస్కూల్ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నిక హెచ్ఎం అక్కిరెడ్డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా ఎన్నిక యింది. చైర్మన్‌గా చీకరమిల్లి హంసలేఖ, వైస్ చైర్మన్‌గా నున్న సుబ్రమణ్యం మరో 13 మంది సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గంటి టిడిపి నాయకులు ముదునూరి పేర్రాజు,చీకరమిల్లి లవరాజు అలాగే తెలుగుదేశం, జనసేన పార్టీ పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన ఎస్‌బిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్

అనపర్తి, మేజర్ న్యూస్ : రామవరం నల్లమిల్లి మూలారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎన్ఎంఎస్ స్టడీ మెటీరియల్ సంబంధించిన బుక్స్ అత్తమూరు గ్రామంలోని ఎస్ బి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ సత్తి లక్ష్మణ్ రెడ్డి చేతుల మీదగా అందించారు. అలాగే టెస్ట్ ద్వారా స్కూలుకి మినరల్ ప్యూరీరిఫైడ్ మిషన్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గెరడా గంగాభవాని, మాజీ సర్పంచ్ తేనె శ్రీనివాస్, ట్రస్ట్ కన్వీనర్ కోనాల సత్తిరెడ్డి మాస్టారు స్కూల్ చైర్మన్ సబ్బెళ్ళ హరికృష్ణ రెడ్డి, వైస్ చైర్మన్ అంజూరి వెంకన్న మరియు గ్రామ పెద్దలు నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి, స్కూల్ హెడ్మాస్టర్ గారు, చింత సురేష్ రెడ్డి, నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి , సభ్యుల సంజీవ్ రెడ్డి, సబ్బెళ్ళ వెంకటరెడ్డి, నల్లమిల్లి వెంకట రామారెడ్డి, సత్తి దోసా రెడ్డి,వార్డ్ నెంబర్లు చేతుల మీదుగా విద్యార్థులకు ఎంఎంఎస్ బుక్స్ పంపిణీ చేశారు.

రైస్ మిల్లర్స్ అధ్యక్షుడుగా బాబీ

కాకినాడ, మేజర్న్యూస్ ప్రతినిధి : కాకినాడ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పరిధిలో మూడు డివిజన్లు ఉన్నాయి. కాకినాడ, తుని, పెద్దాపురం ఏరియా రైస్ మిల్లర్లు అసోసియేషన్ లు జిల్లా పరిధిలో పనిచేస్తున్నాయి. కాగా కాకినాడ ఏరియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా మేదరమాటి వెంకన్న చౌదరి (బాబి) ఎన్నికయ్యారు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని గురువారం కాకినాడలోని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలులో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఆయన గత కొన్ని దశాబ్దాలుగా రైస్ మిల్ నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడు. కాకినాడ ఏరియా రైస్ మిల్లర్స్ అధ్యక్షుడిగా ఎన్నికైన బాబిని పలువురు ప్రముఖులు అభినందించారు. రైస్ మిల్లర్స్ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ మిల్లులు నడుపుతున్నారని, నష్టాలు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా బాబీ పేర్కొన్నారు. ప్రభుత్వంతో మాట్లాడి మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాను అన్నారు. ఏదైతే కాకినాడ పోర్టు నుంచి బియ్యం ఎగుమతులకు సంబంధించి పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో పోర్టు వద్ద చెక్ పోస్టులు ఏర్పాటును స్వాగతిస్తున్నాము అన్నారు. మిల్లర్లు ఎవరూ కూడా బియ్యాన్ని రీసైక్లింగ్ చేయడం లేదని స్పష్టం చేశారు. ఎవరో ఒకరిద్దరు ఉన్నంత మాత్రాన మొత్తం ఆభాండం రైస్ మిల్లర్లపై వేయవద్దని కోరారు. వ్యయ ప్రయాసలకు ఓర్చి రైస్ మిల్లులు నడుపుతున్నాము. నష్టాలు కూడా వస్తున్నాయి. కానీ ఎంతోమందికి వీటి ద్వారా ఉపాధి లభిస్తోంది అన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా మిల్లర్లు పనిచేస్తారు. ప్రభుత్వం కూడా అదే విధమైన సహకారం అందించాలి అని కోరారు. రైతుల నుంచి తడిసిన, మొక్కలు వచ్చిన ధాన్యం కొనమని పౌరసరఫరాలశాఖ చెబు తోంది. అలా తాము కొనుగోలు చేస్తున్నాము. అయితే వీటిని బియ్యం చేసినప్పుడు ఆ బియ్యాన్ని ఎఫ్సిఐ తీసుకోవడం లేదు. ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం రైస్ మిల్లర్లకు దాదాపుగా రూ. 2 వేల కోట్లు బకాయిలు పెట్టిందని వీటిని

నూతన ప్రభుత్వం వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకో వాలని కోరారు. రైతులకు ఆత్మీయంగా ఉండే విధంగా కాకినాడ ఏరియా రైస్ మిల్లులను తీర్చిదిద్దడం జరుగుతుంది అన్నారు. ప్రభుత్వ నుంచి కూడా తమకు అదే సహకారం కావాలి అన్నారు. ప్రభుత్వం మిల్లర్లకు కోట్ల రూపా యలు బకాయి ఉంది, అయితే మిల్లర్లు మిల్లింగ్ చేసేందుకు ధాన్యం ఇచ్చినప్పుడు ప్రభుత్వం అధికంగా బ్యాంకు గ్యారంటీలు అడుగుతోంది, ఈ విషయంలో ఉదారంగా వ్యవహరించాలని కోరారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయలు చినరాజప్ప, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు,రూరల్‌టిడిపి కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి బాబి తదితరులు నూతన అధ్యక్షుడు బాబిని అభినందించారు.

అర్బన్ ఫారెస్ట్ ప్లాంటేషన్ కార్యక్రమ నిర్వహణకు స్థల పరిశీలన

- మెక్లోరిన్ హై స్కూల్, ప్రభుత్వ ఐటీఐ కళాశాల మైదానాలు, ఆర్ఆర్ పార్కును పరిశీలించిన కమిషనర్ భావన

కాకినాడ, మేజర్న్యూస్ :అర్బన్ ఫారెస్ట్ ప్లాంటేషన్ కార్యక్రమ నిర్వహణకు గాను కాకినాడలోని పలు ప్రాంతాలను నగర పాలక కమిషనర్ భావన ఐఏఎస్ గురువారం ఉదయం పరిశీలించారు. ఈనెల 12 నుంచి 15వ తేదీల మధ్య కాకినాడలో నిర్వహించబోయే అర్బన్ ప్లాంటేషన్ కార్యక్రమానికి సీఎం,డిప్యూటీ సీఎం హాజరుకానున్న నేపథ్యంలో స్థల పరిశీలన చేశారు. దీనిలో భాగంగా కాకినాడ మెక్లారిన్ హై స్కూల్ గ్రౌండ్ ఆవరణ, ఆర్ఆర్ నగర్లోని పార్క్, ప్రభుత్వ ఐటీఐ కళాశాల గ్రౌండ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆయా మైదానాల వివరాలు అడిగి తెలుసుకుని, టౌన్ ప్లానింగ్, ఉద్యానవన శాఖ విభాగ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ హరిదాసు, ఎంహెచ్ఓ పృథ్వీ చరణ్, ఏడీహెచ్ సిరిల్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆనూరులో కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం ఆనూరు గ్రామంలో గురువారం బ్లెస్సింగ్ ప్లేస్ కాంపౌండ్ నందు జి.ఎ.ఎం.సి. మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని సంస్థ డైరెక్టర్ ఎస్.చక్రవర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా కేంద్రం నందు ఆరు నెలల ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి, కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ నేషనల్ ప్రెసిడెంట్ జార్జ్ శ్రీమంతుల మాట్లాడుతూ ఒంటరి మహిళలు, వితంతువులు, పేదలు ఈ శిక్షణా కేంద్రం నందు శిక్షణ పొంది ఆర్థికంగా బలోపేతం కావాలని, ఇలాంటి సేవలను జిఎఎంసి నిర్వహిస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మిషన్ ట్రైనర్ వానపల్లి సత్య, వల్లూరి జ్యోతి, సింగన ఏసువేణి, సింగన హేమలత, మురారి సోమరాజు, కె.జోషి,పైడిమళ్ళ రాజేష్,గ్రామ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జిఎఎంసి సంస్థ అనేక గ్రామాలలో ఇలాంటి సేవలను నిర్వహించాలని వారు కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- ఆర్డీవో జే.సీతారామారావు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషిచేయాలని పెద్దాపురం ఆర్డీవో సీతారామారావు తహసీల్దార్లను ఆదేశించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం డివిజన్ పరిధిలోని తహసీల్దారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో పీజీఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇప్పటివరకు పరిష్కరించిన దరఖాస్తులు, పరిష్కరించనవి, సంతృప్తికరంగా ఉన్నాయా లేవా, ఇంకా ఎన్ని అర్జీలు పరిష్కరించాలి, పరిష్కరించక పోవడానికి గల కారణాలు అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతీ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రతీ ఒక్క ఫిర్యాదు గురించి పూర్తి అవగాహనతో సమావేశానికి హాజరు కావాలని స్పష్టం చేశారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని, అలాగే రెవెన్యూ సంబంధిత సమస్యలన్నిటిని సకాలంలో పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముసురుమిల్లి ఎంపీటీసీ కుంజం వంశీ సూచించారు. రంపచోడవరం మండలం ముసురుమిల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఎంపీటీసీ వంశీ కుంజం గురువారం పరిశీలించారు. పాఠశాలలో తరగతి గదులు పరిశీలించి ఆరోగ్యం పై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనారోగ్యంతో ఉన్న పిల్లలకు అందిస్తున్న వైద్య సేవల పై హెచ్ ఎం, వార్డెన్ అడిగి తెలుసుకున్నారు. అలాగే వసతి గృహం, స్టోర్ రూంను, వంట శాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠాలు సిలబస్ ప్రకారం పూర్తిచేయలన్నారు. విద్యార్థుల క్రమ శిక్షణతో పాటు ఆరోగ్యం పై దృష్టి సారించాలన్నారు. అలాగే సీజన్లో వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. వసతి గృహం, పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రంగా చూసుకో వాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ఆర్.పి.కుమార్, వార్డెన్ విజయ, వెల్ఫేర్ అసిస్టెంట్ సిందూర, బొబ్బా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల్లో కూటమి ఘనవిజయం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : పాఠశాల మేనేజ్మెంట్ కమిటీలకు గురువారం జరిగిన ఎన్నికల్లో మండల పరిధిలోని పాఠశాలల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. 17 గ్రామాల్లోని ప్రభుత్వ నిర్వహణలో కొనసాగుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులు పలుచోట్ల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉదయం 10 గంటల నుంచి సచివాలయ సిబ్బంది ఆయా పాఠశాలల వద్ద ఎన్నికల అబ్జర్వర్లుగా వ్యవహరించగా ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఆమోదం తీసుకున్నారు. పాఠశాల మేనేజ్మెంట్ కమిటీలకు ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లను కూటమి నాయకులు అభినందించారు.

ఆత్రేయపురంలో జరిగిన మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు మండల పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా అయ్యాయి. మెర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు ఐదు ప్రాథమిక పాఠశాలలో మేనేజ్మెంట్ కమిటీలకు ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లను గ్రామ సర్పంచ్ మెర్ల రాము, కూటమి నాయకులు అభినందించారు. ఎన్నికల నిర్వహణ తీరును ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఎంఈఓ వరప్రసాదరావు పర్యవేక్షించారు.

మంత్రి దుర్గేష్ సాక్షిగా మూడు పార్టీల నాయకుల వాదులాట

- పంచాయతీ కార్యదర్శి తీరుపై మంత్రి దుర్గేష్‌కు మొరపెట్టుకున్న నాయకులు

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు అగ్రహారం గ్రామంలో ఆగస్టు 8వ తేదీ గురువారం 15 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధుల తో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు శంకుస్థాపనకు వచ్చిన మంత్రి దుర్గేష్ ఎదురుగా గ్రామంలోనే మూడు పార్టీల నాయకుల వ్యవహార సరళి పై ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. మంత్రి వస్తున్నప్పటికీ ఏర్పాట్ల లో నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శి నల్లగొండ దుర్గపై కానూరు అగ్రహారం గ్రామానికి చెందిన కూటమి నాయకులు మంత్రికి ఫిర్యాదు చేశారు. ఇటీవల జరిగిన పెన్షన్ పంపిణీలో కూడా కూటమి నాయకులకు పంచాయతీ కార్యదర్శి సహకరించలేదని పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా కూటమి నాయకులు బహిష్కరించామని మంత్రికి మొరపెట్టుకున్నారు. శంకుస్థాపన కార్యక్రమం వద్ద వైసీపీ నాయకుల ఫోటోలతో కూడిన బ్యానర్లు కట్టడం ఏమిటని జనసేన నాయకులు పంచాయతీ కార్యదర్శిని నిలదీశారు. ఎట్టకేలకు నాయకులను శాంతింప చేసిన మంత్రి దుర్గేష్ శంకుస్థాపన కార్యక్రమం సజావుగా జరిగేటట్లు చూశారు. గ్రామంలో నాయకులందరూ అన్నదమ్ములవలే కలిసిమెలిసి ఉంటూ గ్రామాభివృద్ధికి పాటుపడాలని కానూరు అగ్రహారం గ్రామ నాయకులకు మంత్రి దుర్గేష్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన ఎంపీటీసీ హరిదాసు సుబ్బారావు, గ్రామ టిడిపి అధ్యక్షులు దాసం బాపన్న నాయుడు, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు దాసం మాణిక్యం, తెదేపా జనసేన నాయకులు హనుమంతు సుబ్రహ్మణ్యం, నాగదొర, చిన్న కాపు, జనసేన జిల్లా కార్యదర్శి పాలా సత్యవేరా స్వామి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ, డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు భూపతిరాజు రవివర్మ, ఎంపీడీవో కే హిమామహేశ్వరి, ఈఈ మహమ్మద్ అలీముల్లా, డిఈ కరటూరి రామ్మోహన్ రావు, ఏఈ ఇంచార్జ్ ఎన్ ఏడుకొండలు, వర్క్ ఇన్స్పెక్టర్ అడపా శ్రీనివాస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆకాంక్ష, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బందితోపాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెత్త బండిని కూడా వదలని దొంగలు

- బ్యాటరీలు ఎత్తుకెళ్లటంతో మూలనపడ్డ చెత్తబళ్ళు

పెరవలి, మేజర్ న్యూస్ : ముక్కామల గ్రామంలో పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి కొత్త చిక్కు వచ్చి పడింది. రెండు రోజుల క్రితం ముక్కామల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిలిపి ఉంచిన బ్యాటరీ చెత్త వాహనాలకు సంబంధించిన బ్యాటరీలు దొంగలు ఎత్తుకెళ్లి పోవడంతో బ్యాటరీ చెత్త వాహనాలు మూలన పడిపోయాయి. దీనితో గ్రామంలో పారిశుధ్య పనులకు ఉన్న ఒకే ఒక్క ఆధారం ట్రాక్టర్ పై అదనపు భారం పడింది. బ్యాటరీ చెత్త వాహనాలు గ్రామాల్లో చిన్న చిన్న సందుల్లోకి కూడా వెళ్లి చెత్తను సేకరించి నక్కల కాలువ గట్టు వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ వద్దకు చేర్చడానికి చక్కగా ఉపయోగపడేవని పంచాయతీ పారిశుధ్య సిబ్బంది చెప్పారు. ఈ బ్యాటరీ చెత్త సేకరణ వాహనాల బ్యాటరీలు దొంగలించడంతో గ్రామంలో పారిశుధ్య పనులు కష్టంగా మారాయని వారు వాపోయారు. ఉన్నది ఒకటే ట్రాక్టర్ కావడం అది ప్రతి సందులోకి వెళ్లలేకపోవడం తో చెత్త సేకరణ కష్టంగా మారింది. దీనిపై మేజర్ న్యూస్ గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ ను వివరణ అడగగా గత రెండు రోజులు క్రితం బ్యాటరీలు దొంగిలించిన సంగతి తెలిసిందని వెంటనే పెరవలి పోలీస్ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. అయితే ముక్కామల గ్రామపంచాయతీ కార్యాలయం గ్రామం నడిబొడ్డులో ఉండటం ప్రక్కనే ఉన్న యూనియన్ బ్యాంకు వద్ద సీసీ కెమెరాలు కమ్మ సామాజిక భవనం వద్ద సీసీ కెమెరాలు షాపులు వద్ద సీసీ కెమెరాలు ఏవి పరిశీలించిన వెంటనే దొంగల ఆచూకీ కనిపెట్టవచ్చని మరి అధికారులు ఈ విషయంపై తగు చర్యలు తీసుకోకపోవడం ఏంటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామం నలుమూలలా ఉన్న సీసీ కెమెరాల లో సీసీ ఫుటేజ్ లు పరిశీలించి దొంగల ఆచూకీ కనిపెట్టి పంచాయతీ ఆస్తులను కాపాడాలని వారు ముక్తకంఠంతో కోరుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది - ఎస్ఎంసి ఛైర్మన్ జువ్వల శ్రీనివాస్

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యకు, వైద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని, దానిలో భాగంగా విద్య కోసం ప్రత్యేక శ్రద్ధ, చొరవ చూపిస్తున్నారని, గోరింట గ్రామ ఎలిమెంటరీ స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటి ఛైర్మన్ జువ్వల శ్రీనివాస్ తెలిపారు. గురువారం విద్య శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో స్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీదేవి అధ్యక్షతన, కె.గణేష్‌ల పర్యవేక్షణలో ఎస్ఎంసి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో గ్రామానికి చెందిన జువ్వల శ్రీనివాస్ రెండవసారి విద్య కమిటి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా విద్య కమిటి ఛైర్మన్‌ను గ్రామ సర్పంచ్ పచ్చిపాల నేరీ కుమారి సత్తిబాబు, ఎంపిటిసి పచ్చిపాల సతీష్‌లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ గానుగుల సత్యవేణి, కమిటి సభ్యులుగా పలువురు ఎన్నికయారు. ఉపాధ్యాయులు యు.రాజు, విద్యార్థుల పేరెంట్స్ పచ్చిపాల సత్యానందం, మేకల నారాయణమూర్తి, కుంచె కుమారి, రెడ్డి రాణి, రాసంశెట్టి శివాజీ, పితాని సత్తెబ్బాయి, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా మండలంలోని చినబ్రహ్మదేవం గ్రామంలో మండల ప్రజా పరిషత్ స్కూల్ నందు ఎస్ఎంసి ఎన్నికలలో విద్యా కమిటి ఛైర్మన్‌గా ఆచంట అరుణ, వైస్‌ఛైర్మన్‌గా తుట్టా కుమారి ఎన్నికయినట్లు ప్రధానోపాధ్యాయులు ఆచంట సోమరాజు తెలిపారు. దీనిలో భాగంగా నూతన కమిటిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు అనంతరావు, తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం నాయకులు ఆచంట గంగాధర్, ఆచంట వెంకటరాజులు బలపర్చిన కమిటి ఏకగ్రీవంగా ఎన్నికైంది.

పెద్దాపురంలో ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నికలు

పెద్దాపురం,మేజర్న్యూస్ : పెద్దాపురం పట్టణం, మండల పరిధిలో గల 79 స్కూల్స్ నందు విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం నిర్వహించిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించబడ్డాయని, మండల విద్యాశాఖాధికారులు ఈరంకి ప్రభాకర శర్మ, వి.ఆర్.కె.చౌదరిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ గురువారం మండలంలోని ఆర్.బి.పట్టణం, ఆర్.బి.కొత్తూరు, పట్టణంలోని జె.ఎన్.ఎం. మున్సిపల్ స్కూల్, మహాత్మా గాంధీ స్కూల్ ఎన్నికలను పరిశీలించడం జరిగిందని వారు తెలిపారు. మండలంలోని గుడివాడ, చదలాడ, కాంద్రకోట, వాలుతిమ్మాపురం, జి.రాగంపేట గ్రామాలలో ఆయా ఎస్ఎంసి ఎన్నికలు పెద్దాపురం ఎస్సై వి.మౌనిక పర్యవేక్షణలో నిర్వహించినట్లు వారు తెలిపారు. దీనిలో భాగంగా పెద్దాపురం జె.ఎన్.ఎం. మున్సిపల్ హై స్కూల్ ఎస్ఎంసి ఛైర్మన్‌గా వెన్నెల కృష్ణ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జె.ఎన్.ఎం. మున్సిపల్ హై స్కూల్ హెచ్ఎం కె.శ్రీదేవి, ఆయా స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటి ఛైర్మన్లు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

అంబాజీపేట, మేజర్ న్యూస్ : మండలంలో అంబాజీపేట, గంగలకుర్రు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రవికుమార్ ప్రకటనలో తెలిపారు. అంబాజీపేట, గంగలకుర్రు సబ్ స్టేషన్ పరిధిలో అంబాజీపేట, తొండవరం, వాకలగరువు, కె.పెదపూడి, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం, మొసలపల్లి, నడిపూడి, పాలగుమ్మి, బండారులంక గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. 33 కేవీ విద్యుత్ లైన్లు మరమత్తు పనులు చేపట్టనున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కస్టమ్స్ హౌస్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం

కాకినాడ, మేజర్ న్యూస్ : తలసేమియా వ్యాధిగ్రస్తులకు అండగా కస్టమ్స్ అధికారులు, ఉద్యోగులు స్వచ్ఛంద రక్తదానం చేశారు. కాకినాడ కస్టమ్స్ కార్యాలయంలో జరిగిన రక్తదాన శిబిరంలో ఉద్యోగులతో బాటు ఆదిత్య విద్యార్థులు, కెఎస్పీఎల్, యూపీఎస్-ఎల్, కోరమాండల్, సాయి ఆయిల్ ఫీల్డ్, సాన్ మెరైన్ తదితర సంస్థలు నుండి ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ శిబిరాన్ని చీఫ్ కమిషనర్ సంజయ్ రాధి సూచనల మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ సాధు నరసింహారెడ్డి మాట్లాడుతూ తలసేమియా వ్యాధిగ్రస్తులకు నిరంతరం రక్తం అవసరమౌతుందని, వారికి అండగా ఉండేందుకు రాష్ట్రవ్యాప్తంగా కస్టమ్స్ ఉద్యోగులు నాలుగు వేల యూనిట్లు రక్త దానం చేస్తున్నారన్నారు. బాధ్యత గల పౌరులు రక్తదానానికి ముందుకు రావాలని సూచించారు. అందులో భాగంగా గురువారం ఇక్కడ 200 మంది రక్త దానం చేయడం ఆనందదాయకం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఎమ్.శ్రీనివాస్, అసిస్టెంట్ కమిషనర్ అబ్దుల్ అజీమ్, సూపరింటెండెంట్ కె.శివకుమార్, భాను, దయానంద్, వై.శ్రీనివాస్, కస్టమ్స్ ఉద్యోగులు పాల్గొనగా రెడ్ క్రాస్ సంస్థ రక్తం సేకరించింది.

యాక్సిడెంట్ కేసులను పరిష్కరించేందుకు సెప్టెంబర్ 14న లోక్‌అదాలత్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత వివిధ భీమా సంస్థల ప్రతినిధులు మరియు ఆ సంస్థల న్యాయవాదుల, మోటార్ వాహనాల యాక్సిడెంట్ క్లెయిమ్‌దారుల తరుపు న్యాయవాదులతో జిల్లా కోర్టు ఆవరణలో గురువారం సమావేశమయ్యారు. సెప్టెంబర్ 14 వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ నందు అధిక మొత్తంలో మోటారు వాహనాల యాక్సిడెంట్ కేసులను పరిష్కరించేందుకు, బాధితులకు తగు పరిహారం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఈ మేరకు పెండింగ్‌లో ఉన్న మోటారు వాహనాల యాక్సిడెంట్ కేసులను గుర్తించి ఆ జాబితాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలన్నారు. త్వరలో నిర్వహించనున్న ముందస్తు లోక్ అదాలత్ సమావేశాల్లో భీమా సంస్థల వారు, యాక్సిడెంట్ కేసుల్లోని బాధితులు, ఇరు పక్షాల న్యాయవ